# సొంతింటికి వచ్చిన ఆనందంగా ఉంది..

- నా అభిమానుల అభిప్రాయాన్ని గౌరవించే కాంగ్రెస్‌లోకి..
- ఒక కార్యకర్తగా మొదట కాంగ్రెస్‌లోనే ఎదిగిన మొక్కని..
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేస్తా..
- నాపై నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానించిన వారికి ధన్యవాదాలు
- శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ
- దేవి ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మ



**కొత్తగూడెం, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీలో చేరితే సొంతింటికి.. సొంత ఊరికి.. కన్నతల్లి ఇంటికి వచ్చిన ఆనందంగా ఉందని, నా అభిమానుల అభిప్రాయాన్ని గౌరవించే కాంగ్రెస్‌లోకి రావడం జరిగిందని, ఒక కార్యకర్తగా మొదట కాంగ్రెస్‌లోనే ఎదిగిన మొక్కని రెండు సార్లు ఎంపిటిసిని చేసిందని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేస్తానని, నాపై నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానించిన వారికి శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు సోదరి దేవి ప్రసన్నను శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ.. పార్టీకి మంచి పేరు తేవాలని, మహిళలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు వచ్చినా అవి ప్రజలకు తెలిసేలా వివరించాలని, మహిళా సభ్యత్వాలలో చురుగ్గా పాల్గొనాలని, అయినా ఇది నీకు సొంత ఇల్లే కదా ఇప్పటికైనా సొంత గూటికి వచ్చినందుకు శుభాకాంక్షలు అని అన్నారు.

శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ మాట్లాడుతూ.. తనను వరుసగా మూడు సార్లు ఎంపీటీసీగా గెలిపించిన కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళానని, ఒక కార్యకర్తగా ఫస్ట్ కాంగ్రెస్ పార్టీలోనే ఎదిగిన మొక్కని రెండు సార్లు ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుండే గెలిచానని, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 2004లోనే చేశానని, 2006, 2013లో కాంగ్రెస్ పార్టీ నుండి రెండు సార్లు ఎంపీటీసీగా గెలిచానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తే సొంత ఇంటికి సొంత ఊరికి కన్నతల్లి దగ్గరకు వచ్చిన ఆనందంగా ఉందని, తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, తూము చౌదరి, ఆళ్ళ మురళి, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఊకంటి గోపాలరావు, జేవీఎస్ చౌదరి, పెదబాబు, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వసంతకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు వచ్చినా అవి ప్రజలకు అందేలా చేస్తూ మీకు పార్టీకి వన్నె తెచ్చే విధంగా ఉంటానని శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ అన్నారు.



# పడకేసిన ప్రజారోగ్యం..

- విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనా
- ముందస్తు కార్యాచరణ లేక ప్రజలు తీవ్ర అవస్థలు
- ప్రాణాలంటే లెక్క లేదా ఇప్పటికైనా చర్యలు తీసుకోండి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

పజా పాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ ప్రజారోగ్యాన్ని పాతరేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాలన పడకేసిందని ప్రజారోగ్య వ్యవస్థను గాలికి వదిలేయడంతో జనం విష జ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.గత తొమ్మిది నెలలుగా పారిశుద్ధ్య నిర్వహణ దిగజారిపోవడంతో దోమల బెడదతో డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యాతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా పల్లె,పట్టణం తేడా లేకుండా రోగుల సంఖ్య పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్ కు ముందే చర్యలు తీసుకోవాలనే కనీస అవగాహన సర్కారుకు లేకపోవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడే దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు.ప్రైవేట్ ఆసుపత్రులపై నియంత్రణ లేకపోవడంతో రోగుల వద్ద నుండి భారీగా డబ్బు దండుకుంటున్నారని ఆరోపించారు.విష జ్వరాలు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దోమల బెడద లేకుండా ఇప్పటికైనా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత నివారించి విష జ్వరాల పరీక్షలను పెంచాలని,మందుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి టిప్పర్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## సమావేశం నిర్వహించండి..

**కొత్తగూడెం, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

ది సింగరేణి టిప్పర్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5 ఇంక్లైన్ నందు లారీ అసోసియేషన్ ఆఫీస్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దువ్వ సంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాకు 2018లో ఎన్నికలు జరిగాయని, ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదని తెలిపారు. 2023 సెప్టెంబర్ 6 తేదీన కొత్తగూడెం డీఎస్పీ తమకు తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికల 2023 తర్వాత ఎన్నికలు నిర్వహించుకోమని సూచనలు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి 9 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని, తమకు ఎన్నికలు లేకపోవడం వల్ల కిరాయిలు పెరగటం లేదని, టోల్ ఛార్జ్ పెరగట్లేదని, ఆరు సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్ ఇవ్వట్లేదని ఈ విషయాన్ని కమిటీ ఇంచార్జ్ ఎస్.కె ఇర్ఫాన్ పాషాను అడిగితే మాపైన కేసులు పెడుతు న్నాడని వాపోయారు. అతడికి అసోసియేషన్ ఎలాంటి హోదా లేదని, కానీ అతను దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, అతన్ని ఏ విషయం అడిగినా అధికారులు తమ చుట్టాలు ఉన్నారని బెదిరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నాయ కులు, అధికారులు స్పందించి సమావేశాన్ని నిర్వహించేలా చేయాలని కోరారు. ఈ సమావేశంలో వాకపల్లి బాలకృష్ణ, జల్లి శ్రీనివాస్, విజయ్ కుమార్, సాంబశివరెడ్డి, కోల నాగ వర్మ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు

**హైదరాబాద్, సెప్టెంబర్25(కెరటం ప్రతినిధి)**

మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేశారు. ఐఎస్పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా 9వ తరగతి ఐజీసీఎస్ఈలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పేపర్ రీసైక్లింగ్, సస్టైనబిలిటీపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న కాగితపు వ్యర్థాలను తగ్గించడంలో భాగంగా రీసైకిల్ ద్వారా వస్తువులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గౌలిదొడ్డిలో ఉన్న కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం విరాళాల డ్రైవ్, వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు కాగితపు వ్యర్థాలు సేకరించి.. వాటిని ముక్కలు చేసి గుజ్జుగా మార్చారు. ఆ గుజ్జు తర్వాత కాగితంగా రూపాంతరం చెందింది. ఈ కాగితం బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేయడానికి మూల పదార్థంగా పని చేసింది. ఈ బొమ్మలను కేశవ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ వర్క్‌షాప్లో పేపర్ రీసైక్లింగ్ కళను పిల్లలకు నేర్పించారు.

'పేపర్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం బాగుంది. చిన్న చిన్న విరాళాలు కూడా పర్యావరణానికి ఎలా ఉపయోగపడతాయో? తెలుసుకున్నాం. రీసైకిల్ చేసిన మెటీరియల్‌తో బొమ్మలు తయారు చేయడం, అంగన్‌వాడీ పిల్లలు వాటిని అందుకోవడం చూసిన ఆనందం మాటల్లో చెప్పలేను. ఇది మరింత బాధ్యతగా, స్పృహతో ఉండాలని మాకు నేర్పింది' అని ఈ ప్రాజెక్టులో పాల్గొన్న ఒక విద్యార్థి తెలిపారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావం ప్రశంసనీయమన్నారు. సృజనాత్మకత, పర్యావరణంపై బాధ్యతను ప్రోత్సహించే అర్థవంతమైన ప్రాజెక్ట్‌లను మా విద్యార్థులు చేపట్టడం ఆనందదాయకం అన్నారు. 'ప్రాజెక్ట్ గో కురిన్' కింద విద్యార్థులు చేసిన ఈ పని సానుకూల మార్పును సృష్టిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.